## రేవంత్‌కు పక్కలో
# బల్లెంలా రాజగోపాల్ రెడ్డి



2 లో


# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్ 08.09.2025 | 24 క్యారెట్లు 10,848.00 | కిలో వెండి 1,37,900 | 31 °C | సంపుటి:3 | సంచిక:251

www.vishalabharati.com




## మోడీ చేతిలో



## బీఆర్ఎస్‌కు ఉరిలా కాళేశ్వరం

# కేసీఆర్ భవిష్యత్

## ప్రభుత్వం కమిషన్ చేత విచారణ

- శాసనసభలో ప్రవేశపెట్టి చర్యలు
- అడ్డుకోవడానికి హైకోర్టులో పిటిషన్లు
- సీబీఐకి అప్పగిస్తున్నట్లు సీఎం
- ఇప్పుడు బంతి మోడీ కోర్టులో
- తెలివిగా కేంద్రానికి అప్పగించేశారు
- బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దోచుకుంది

2 లో

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ దాని అధినేత కేసీఆర్, ఆ పార్టీ మూల స్థంభం వంటి హరీష్ రావుల పాలిట కాళేశ్వరం కేసు ఉరి తాడులా బిగుసుకుంటుందని ఎవరూ ఊహించలేదు. అందువల్లే రేవంత్ ప్రభుత్వం కమిషన్ చేత దానిపై విచారణ జరిపిస్తున్నా లైట్ తీసుకున్నారు. కానీ ఎప్పుడైతే ఆ నివేదికని శాసనసభలో ప్రవేశపెట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ప్రకటించారో అప్పుడే కేసీఆర్, హరీష్ రావు మేల్కొన్నారు. దానిని అడ్డుకోవడానికి హైకోర్టులో పిటిషన్లు వేశారు. ఆవిదంగా దానికి బ్రేకులు వేయగలమని భ్రమ పడ్డారు. ఒకవేళ ఆ కేసుని సీఐడీకి అప్పగించినా దానితో చెడుగుడు ఆడుకునేందుకు వారు సిద్దంగానే ఉన్నారు.

- విశాలభారతి, స్టేట్ బ్యూరో



# తేల్చుకుంటాం రండి..!

- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అరెస్ట్
- ఖండించిన ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి
- పోలీసుల వ్యవహార శైలిపై ఆగ్రహం
- తెలంగాణలో పోలీస్ రాజ్యం
- మంత్రులకు పాలన చేతకాదు
- సోషల్ మీడియా పైన అక్రమ కేసులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** సూర్యాపేటలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడి అక్రమ అరెస్టును మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా పోలీసుల వ్యవహార శైలిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో పోలీస్ రాజ్యం నడుస్తోందని.. మంత్రులకు పాలన చేతకాక పోలీసులను ముందుపెడుతున్నారని మండిపడ్డారు. ప్రజల నుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన సాగిస్తున్నారని

మిగతా 2 లో



2 లో

# జిల్లాల పర్యటనకు కేటీఆర్

- స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక దిశగా పార్టీ కేడర్
- బీఆర్ఎస్‌ను బలోపేతం చేసే కార్యక్రమాలు
- అడ్డుకోవడానికి హైకోర్టులో పిటిషన్లు
- 13న గద్వాలలో భారీ బహిరంగ సభ
- కేటీఆర్.. కేసీఆర్‌తో వరుస సమావేశాలు
- ఎర్రవల్లి నివాసానికి నేతల క్యూ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతలో భాగంగా జిల్లాల పర్యటనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు త్వరలో శ్రీకారం చుట్టనున్నారు. మరోవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక దిశగా పార్టీ కేడర్‌ను సమాయత్తం చేయడంపైనా దృష్టి పెట్టనున్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్‌ను బలోపేతం చేసేలా కార్యక్రమాలను చేప ట్టనున్నారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 10, 11 తేదీల్లో కొత్తగూడెం, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేటీఆర్ పర్యటించనున్నారు.

## వరంగల్‌లో
# వర్ష బీభత్సం

- వరంగల్ నగరంలో భారీ వర్షం
- రైల్వే అండర్ బ్రిడ్జి కింద భారీగా నీరు
- వరదలో రెండు ఆర్టీసీ బస్సులు
- సురక్షితంగా ప్రయాణికులు
- బస్సుల్లో సుమారు వంద మంది
- సహాయక చర్యల్లో పోలీసులు



2 లో



# కవిత లిక్కర్ రాణి

- బీసీ రిజర్వేషన్ కృతజ్ఞత సభ
- సభ ఏర్పాట్లు పరిశీలన
- 15న కామారెడ్డిలో నిర్వహణ
- పర్యటించిన మంత్రులు


- బీసీ రిజర్వేషన్ కృతజ్ఞత సభ
- సభ ఏర్పాట్లు పరిశీలన
- 15న కామారెడ్డిలో నిర్వహణ
- పర్యటించిన మంత్రులు


**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఐదుగురు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, వాకటి శ్రీహరి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పర్యటించారు. ఈ నెల 15న కామారెడ్డిలో బీసీ రిజర్వేషన్ కృతజ్ఞత బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రులు పరిశీలించారు. ఈ మేరకు ఇందిరాగాంధీ స్టేడియం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానాలను సందర్శించారు. బీసీ డిక్లరేషన్ సభకు ఇందిరా గాంధీ స్టేడియం స్థలం సరిపోదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయంగా డిగ్రీ కళాశాల మైదానం పరిశీలించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో

మిగతా 2 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సోమవారం
08.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# వరంగల్‌లో వర్ష బీభత్సం

- వరంగల్ నగరంలో భారీ వర్షం
- రైల్వే అండర్ బ్రిడ్జి కింద భారీగా నీరు
- వరదలో రెండు ఆర్టీసీ బస్సులు
- సురక్షితంగా ప్రయాణికులు
- బస్సుల్లో సుమారు వంద మంది
- సహాయక చర్యల్లో పోలీసులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
వరంగల్ నగరంలో భారీ వర్షం బీభత్సం సృష్టించింది. ఎడతెరిపిలేని వర్షం కారణంగా రైల్వే అండర్ బ్రిడ్జి కింద భారీగా వరద నీరు చేరింది. ఈ వరదలో రెండు ఆర్టీసీ బస్సులు చిక్కుకుపోయాయి. బస్సుల్లో ఉన్న ప్రయాణికులను పోలీసులు, స్థానికులు కలిసి సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. ఆదివారం ఉదయం భారీ వర్షం వల్ల వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి పూర్తిగా నీటితో నిండిపోయింది. ఈ మార్గంలో వెళ్తున్న రెండు ఆర్టీసీ బస్సులు, వరద నీటి లోతును అంచనా వేయలేక మధ్యలో చిక్కుకుపోయాయి. బస్సులు పూర్తిగా నీటిలో మునిగిపోవడంతో లోపల ఉన్న సుమారు వంద మంది ప్రయాణికులు భయంతో కేకలు వేశారు.
స్థానికులు వెంటనే మిల్స్ కాలనీ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తాడు సాయంతో బస్సుల్లో ఉన్న ప్రయాణికులను ఒక్కొక్కరిగా సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. బస్సులు కరీంనగర్ జిల్లా అన్నారం, మహబూబాబాద్ నుంచి వస్తున్నట్లు గుర్తించారు. ఈ ఘటన తర్వాత ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు ఆ మార్గాన్ని వెంటనే మూసివేశారు. ఇతర వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లించారు. ఈ అండర్ బ్రిడ్జి కింద తరచుగా నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.
ఇక దక్షిణ ఒడిశా–ఉత్తరాంధ్ర తీరాల మీదుగా వాయువ్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (%×వీణ%) తెలిపింది. ఈ ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో వర్షాలు ఊపందుకున్నాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నేడు ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. కొన్ని ప్రాంతాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం కూడా ఉంది. ఈ పరిస్థితుల దృష్ట్యా పలు జిల్లాలకు వాతావరణ శాఖ పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది

# మోడీ చేతిలో కేసీఆర్ భవిష్యత్

- బీఆర్ఎస్‌కు ఉరిలా కాళేశ్వరం
- ప్రభుత్వం కమిషన్ చేత విచారణ
- శాసనసభలో ప్రవేశపెట్టి చర్చలు
- అడ్డుకోవడానికి హైకోర్టులో పిటిషన్లు
- సీబీఐకి అప్పగిస్తున్నట్లు సీఎం
- ఇప్పుడు బంతి మోడీ కోర్టులో
- తెలివిగా కేంద్రానికి అప్పగించేశారు
- - బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దోచుకుంది



కానీ వారు కలలో కూడా ఊహించనివిధంగా ఆ కేసుని సీబీఐకి అప్పగిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి సభలో ప్రకటించి వారికి పెద్ద షాక్ ఇచ్చారు. కనుక ఇప్పుడు బంతి మోడీ కోర్టులో పడింది. కనుక వారు ఏవిదంగా 'సర్వ్' చేస్తారో చూడాలి. ఈ కేసుని సీబీఐకి అప్పగించి బీఆర్ఎస్ పార్టీని దెబ్బకొట్టే బాధ్యతని, ఆ చెడ్డపేరుని సీఎం రేవంత్ రెడ్డి తెలివిగా కేంద్రానికి అప్పగించేశారు. ఒకవేళ కేసీఆర్‌ని ప్రధాని మోడీ ఉపేక్షిస్తే వచ్చే ఎన్నికలలో రేవంత్ రెడ్డి ఇదే చెప్పుకొని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య రహస్య అవగాహన ఉందని ప్రచారం చేసుకునే వెసులుబాటు ఉంచుకున్నారు. తెలంగాణలో ఎప్పటికైనా బీజేపీ అధికారంలోకి రావాలని ప్రధాని మోడీ కూడా కోరుకుంటున్నారు.
కనుక సీఎం రేవంత్ రెడ్డి అందించిన ఈ బలమైన ఆయుధాన్ని ఎలా వాడుకుంటారో చూడాలి. సీబీఐ విచారణకు ఆదేశించి కేసీఆర్, హరీష్ రావులను అరెస్ట్ చేయిస్తే బీఆర్ఎస్ పార్టీకి సానుభూతి, బీజేపీ పట్ల తెలంగాణ ప్రజలలో వ్యతిరేకత కలిగే అవకాశం ఉంటుంది. కనుక ఈ కేసుతో బీఆర్ఎస్ పార్టీని విలీనం చేసుకునేందుకే మొగ్గు చూపవచ్చు. అందుకు బీఆర్ఎస్ పార్టీ సిద్దంగానే ఉందని కల్వకుంట్ల కవిత బయటపెట్టారు కూడా. కనుక కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ కథని ప్రధాని మోడీ ఏవిదంగా ముగించబోతున్నారో రాబోయే రోజుల్లో తెలుస్తుంది.
దీనితో పాటు కేసీఆర్ కుమార్తె, బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాజీ మంత్రి హరీష్ రావు, సంతోష్ రావులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాలలో ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీలో పెను ప్రకంపనలను సృష్టించాయి. కాళేశ్వరం అవినీతిలో హరీష్, సంతోష్ ల ప్రమేయం ఉందని, వారి దన దాహం, అత్యాశ కలిపి కేసీఆర్ రాజకీయ జీవితానికి అవినీతి మరకలు అంటించాయని, ఇటు కాంగ్రెస్ అటు బీజేపీ రెండు పార్టీలతో హరీష్ తెరచాటు రాజకీయాలు నడుపుతున్నారంటూ వారిద్దరి మీద కవిత తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.
ఈ నేపథ్యంలో వ్యక్తిగత విదేశీ పర్యటన ముగించుకుని హైద్రాబాద్ చేరుకున్న హరీష్ రావును మీడియా చుట్టు ముట్టింది. కవిత ఆరోపణల పై ప్రశ్నల వర్షం కురిపించింది. అయితే అందుకు హరీష్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమాల నుంచి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు వరకు అటు బీఆర్ఎస్‌లో ఇటు కేసీఆర్ రాజకీయ జీవితంలో తన పాత్ర, ప్రమేయం ఏమిటి అనేది అందరికి తెరచిన పుస్తకమే అంటూ హుందాగా బదులు చెప్పారు. అయితే కవిత హరీష్ పై తీవ్రమైన అవినీతి ఆరోపణలు చేసినప్పటికీ బీఆర్ఎస్ కానీ కేసీఆర్ కుటుంబం కానీ కవితను పక్కన పెట్టి మరి హరీష్ కు మద్దతు తెలిపింది.
కవిత ప్రెస్ మీట్ తరువాత బీఆర్ఎస్ సోషల్ మీడియా హరీష్ 6 అడుగుల బులెట్ అంటూ పోస్ట్ చేయగా దానిని కేటీఆర్ తన సోషల్ మీడియా వేదికగా మరోసారి రీ పోస్టు చేసి హరీష్ వెంటే బీఆర్ఎస్ అనేదానికి అధికారిక ముద్ర వేశారు. ఈ రకంగా బీఆర్ఎస్ లో హరీష్, కవిత పై నెగ్గి కేసీఆర్ దగ్గర, కేటీఆర్ దగ్గర తన పట్టు నిలుకున్నారు. మరి ఈ విషయంలో కవిత మీద పై చేయి సాధించిన హరీష్ కాళేశ్వరం వివాదంలో కూడా కవిత చేసిన అవినీతి ఆరోపణల మీద నెగ్గగలరా అనే ప్రశ్న తలెత్తుతుంది.

# కవిత లిక్కర్ రాణి



(మొదటి పేజీ తరువాయి)
చర్చించి సభా స్థలాన్ని ఫైనల్ చేయనున్నట్లు స్పష్టం చేశారు.
ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు.. భారీ వర్షాలకు కామారెడ్డిలో చాలా నష్టం వాటిల్లిందని తెలిపారు. వరద పరిశీలనకు వచ్చినప్పుడు సీఎం రేవంత్ రెడ్డితో బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ గురించి మాట్లాడినట్లు గుర్తు చేశారు. బీసీ డిక్లరేషన్‌కు తానే బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు. డిక్లరేషన్ ప్రకటించి ఏడాది పూర్తయిన రోజైనా.. ఈనెల 15న సభ పెట్టాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డిలోనే భారీ సభకు ప్లాన్ చేసినట్లు స్పష్టం చేశారు. అన్ని వర్గాల నాయకులు బీసీ రిజర్వేషన్లకు అండగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు.
బీసీ రిజర్వేషన్ బిల్లు చట్టం కాకుండా.. బీజేపీ నాయకులు ఆపుతున్నారని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. బీజేపీ నాయకులు దేవుడి పేరిట ఓట్లు అడుక్కునే బిచ్చగాళ్ళని విమర్శించారు. తాము పూజలు చేస్తాం, గుళ్ళకు వెళ్తాం.. కానీ దేవుళ్ళ పేరిట ఓట్లు అడగమని ధీమా వ్యక్తం చేశారు. బీసీల రిజర్వేషన్ వచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. బండి సంజయ్ నడవడి, నిర్ణయం బీసీ బిడ్డలాగా లేదని మండిపడ్డారు. తనని సెక్యూరిటీ కోసం తిరుగుతున్న అని అంటున్న.. బండి సంజయ్‌కు ఇద్దరం సెక్యూరిటీ వదిలేసి జనంలో తిరుగుదాం రా.. అని సవాల్ విసిరారు. బీసీ బిడ్డగా రిజర్వేషన్లను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని నిలదీశారు.
తాము చేసిన చట్టానికి చట్టబద్ధత చేయించండని బీజేపీ కేంద్ర మంత్రులను మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. బీజేపీ నాయకుల బాగోతం బయట పెట్టడానికే కామారెడ్డిలో భారీ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్రంపై శంఖారావం పూరించడానికి.. 15న సమరానికి సిద్ధం కావాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలునిచ్చారు. ప్రధాని మోదీ ఆరా తీసే స్థాయిలో సభ జరగాలని సూచించారు. జిల్లా కోడలు మాజీ ఎమ్మెల్సీ కవిత లిక్కర్ రాణిగా జిల్లాకు చెడ్డపేరు తెచ్చారని ఎద్దేవా చేశారు.
పదేళ్లుగా బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు. సాక్షాత్తూ కవిత ఈ దోపిడీని బయట పెట్టారని గుర్తు చేశారు. వాటాల్లో తేడాలు రావడంతో కవిత పార్టీ నుంచి బయట పడ్డారని విమర్శించారు.
కవిత తాము చేసిన దోపిడీని ఒప్పుకున్నారన్నారు. ఈ విషయం ఐదేళ్ల క్రితం చెప్పి ఉంటే సన్మానం చేసే వాళ్ళమని పేర్కొన్నారు. కవిత విషయం కూడా కేసీఆర్ ఆడిస్తున్న నాటకం కావచ్చని అనుమానం వ్యక్తం చేశారు. కల్వకుంట్ల కుటుంబం అంతా దొంగలే.. అని విమర్శించారు. కేసీఆర్ మళ్లీ పిలిస్తే కవిత వెళ్లదా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ పార్టీ ఉండదని రెండేళ్ల కిందట చెప్పానని మహేష్ కుమార్ గౌడ్ గుర్తు చేసుకున్నారు.

# రేవంత్‌కు పక్కలో బల్లెంలా రాజగోపాల్ రెడ్డి

- ట్రిపుల్ ఆర్ భూ బాధితులతో రాజగోపాల్ రెడ్డి
- ఢిల్లీలో పెద్దల్ని కలిసినా న్యాయం జరగలేదు
- ప్రభుత్వం మారాలేమో అని వ్యాఖ్యలు
- నాకు జరిగిన అన్యాయాన్ని నేను తట్టుకున్నా
- - ప్రజలకు అన్యాయం జరుగితే సైలెంట్‌గా ఉండలేను
- - అవసరమైతే ట్రిపుల్ ఆర్ రద్దయినా సరే
- పదవుల కోసం సీఎం దగ్గరకు వెళ్లే మనిషిని కాను



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
రీజనల్ రింగ్ రోడ్‌లో భూములు కోల్పోతున్న చౌటుప్పల్ డివిజన్ (ఉత్తర భాగం) రైతులు తలుపు తట్టని అధికారులు లేరు. ఢిల్లీలో పెద్దల్ని కలిసినా బాధితులకు న్యాయం జరగలేదు. వాళ్లకు కావాల్సిన విధంగా జరగాలంటే ప్రభుత్వం మారాలేమో" అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం హయాంలో దివీస్ సంస్థ కోసం రూట్ అలైన్‌మెంట్ మార్చారు. ఇప్పుడు దక్షిణ భాగం మారాలంటే మొదటగా ఉత్తర భాగం అలైన్‌మెంట్ మారాలి. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం అలైన్‌మెంట్ మారాలంటే రాష్ట్ర ప్రభుత్వమే మారాలేమో అని కాంగ్రెస్ నేత రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు.
భూనిర్వాసితులతో రాజగోపాల్ రెడ్డి సమావేశం..
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం భూనిర్వాసితులతో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి భూములు కోల్పోనున్న రైతులతో మాట్లాడారు. "నాకు జరిగిన అన్యాయాన్ని నేను తట్టుకున్నాను. కానీ ప్రజలకు అన్యాయం జరుగుతుంటే మాత్రం సైలెంట్‌గా ఉండలేను. అవసరమైతే ట్రిపుల్ ఆర్ రద్దయినా సరే, ఉత్తర భాగం భూనిర్వాసితుల హక్కులను కాపాడుతా" అని రైతులకు ఆయన భరోసా ఇచ్చారు.
ప్రజల కోసం ఏ త్యాగానికైనా రెడీ...
"మన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ ప్రశ్నించి, స్తంభింపజేయాలి. మునుగోడు ప్రజలే నాకు బలం, వారి కోసం ఎలాంటి పోరాటానికైనా, అవసరమైతే ఎంత త్యాగం చేయడానికైనా సిద్ధంగా ఉన్నాను. అదే విధంగా ప్రజలు, రైతులు కూడా నాతో కలిసి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉండాలి. నేను అధికార పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యేనైనా, ప్రజలకు అన్యాయం జరిగితే రాష్ట్ర ప్రభుత్వంతో పోరాటానికి మాత్రం వెనుకాడను. పదవుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరకు వెళ్లే మనిషిని కాను. నాకు నా ప్రాంత ప్రజలే ముఖ్యమని సీఎంకు చెబుతానని" ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు.
**మునుగోడు ప్రజలకే ఎక్కువ నష్టం...**
"నాపై ఉంచిన మీ నమ్మకాన్ని ఎన్నటికీ వమ్ము చేయను. రైతుకు, భూమికి మధ్య ఉన్న బంధం విడదీయలేనిది. భూమి అంటే కేవలం వ్యవసాయం కాదు. అది మనకు దక్కే గౌరవం, ఒక స్టేటస్. ట్రిపుల్ ఆర్ లో భాగంగా చేస్తున్న పనులలో ఎక్కువ భూములు కోల్పోతున్నది మునుగోడు నియోజకవర్గ ప్రజలే. వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాను. అవసరమైతే కేంద్ర మంత్రులను కూడా కలుసుకుని మన సమస్యలు వారికి వివరిస్తాను. మీకు న్యాయం జరిగేవరకు బాధ్యతగల ఎమ్మెల్యేగా మీతో కలిసి పోరాడతా" అని వారికి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం జరిగిన ఈ సమావేశంలో నారాయణపురం మండలానికి చెందిన భూములు కోల్పోయిన రైతులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఇదివరకే మంత్రి పదవి విషయంపై రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రభుత్వంలో సెగలు రేపుతున్నాయి. తాజాగా ట్రిపుల్ ఆర్ అలైన్ మెంట్ విషయాన్ని లేవనెత్తారు.



# తేల్చుకుంటాం రండి..!

(మొదటి పేజీ తరువాయి)
దుయ్యబట్టారు.
బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా పైన అక్రమ కేసులు పెడుతున్నారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా లైన్ వీడియో తీసి పెట్టినా కేసులు పెట్టడం దుర్మార్గం అని మండిపడ్డారు. 'అర్థం లేని కేసులో అర్ధరాత్రి అరెస్టులు అక్రమం. ఓ తాగుబోతు ఇచ్చిన ఫిర్యాదుతో మా పార్టీ సీనియర్ నాయకుడిని అరెస్ట్ చేయడం దుర్మార్గం. ప్రజల ఒత్తిడితోనే ఈరోజు పోలీసులు తలొగ్గారు. చట్టవిరుద్ధంగా పోలీసులు నడుచుకోవద్దు' అని పోలీసులకు హితవు పలికారు.
'ప్రజల ఒత్తిడితోనే ప్రభుత్వం మెడల వంచాలి. ఇటువంటి ఉద్యమాలు కేవలం కార్యకర్తలను విడిపించుకోవడం కోసమే కాదు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు కొనసాగుతాయి. రెండేళ్లు గడువిచ్చినం.. ఇంకా సరిపోలేదా. ఈ ప్రభుత్వానికి రెండేళ్లు గడువు ఇవ్వడం అంటేనే అది కేసీఆర్ విజ్ఞతకు నిదర్శనం. 6 గ్యారంటీల్లో మీరు చేస్తున్న మోసాలు ఒకటొకటిగా ఎండగడతాం. ఎన్ని కేసులు పెడతారో.. ఎంత మందిని జైల్లో పెడతారో తేల్చుకుంటాం' అని పోలీసులకు హెచ్చరించారు.
'ఉద్యమాలు.. ఇటువంటి కేసులు మాకు కొత్త కావు. ప్రజా ఉద్యమాలు మొదలైతే పోలీసులు కూడా మిమ్మల్ని కాపాడలేరు. ప్రజల అండ ఉన్నంతవరకు ఇటువంటి కేసులు భయపెట్టలేవు. సూర్యాపేట, నల్లగొండ ఎస్పీలకు మరోమారు చెబుతున్న.. శాంతి భద్రతలు అదుపు తప్పొద్దు. పోలీస్ అధికారులను చట్ట ప్రకారం పని చేసేటట్టు చేయండి' అని పోలీసులకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జగదీశ్ రెడ్డి హితవు పలికారు.
ఒక పక్క గంజాయి మూకలతో సమాజం తప్పుదోవ పడుతుంది. ముందు వాటిపై దృష్టి పెట్టండి. ఈ అక్రమ కేసులపై పెట్టే శ్రద్ధ యూరియా ఇవ్వడంపై పెడితే బాగుంటుంది. చిల్లర కేసులకు బీఆర్ఎస్ స్టా శ్రేణులు, భయపడే పనిలేదు. పార్టీ నాయకుడిని కాపాడుకోవడానికి వచ్చిన కార్యకర్తలు, మహిళలకు అభినందనలు' అని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు.

# జిల్లాల పర్యటనకు కేటీఆర్

- స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక దిశగా పార్టీ కేడర్
- బీఆర్ఎస్‌ను బలోపేతం చేసే కార్యక్రమాలు
- అడ్డుకోవడానికి హైకోర్టులో పిటిషన్లు
- 13న గద్వాలలో భారీ బహిరంగ సభ
- కేటీఆర్.. కేసీఆర్‌తో వరుస సమావేశాలు
- ఎర్రవల్లి నివాసానికి నేతల క్యూ

13న గద్వాల నియోజకవర్గంలో జరిగే ర్యాలీ, బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొంటారు. సుమారు వారం రోజులుగా ఎర్రవల్లి నివాసంలోనే ఉంటున్న కేటీఆర్.. కేసీఆర్‌తో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. తన సోదరి, ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేయడంతో పార్టీలో నెలకొన్న గందరగోళానికి తెరపడిందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో త్వరలో జరుగనున్న ఎన్నికలపై కేటీఆర్ దృష్టి కేంద్రీకరించారు.
దసరా పండుగ లోపు వీలైనన్ని జిల్లాలు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించేందుకు షెడ్యూలు సిద్ధం చేసుకుంటున్నారు. ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించిన నియోజకవర్గాలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు లక్ష్యంగా ఇతర పార్టీల నుంచి నేతలు, కార్యకర్తల చేరికల వ్యూహానికి పదును పెడుతున్నారు. కాగా, ఈ నెల 13న గద్వాల పర్యటనలో మాజీ మున్సిపల్ చైర్మన్ కేశవ్ బీఆర్ఎస్‌లో చేరనున్నారు.
సీనియర్ నేత హరీశ్‌రావు లక్ష్యంగా ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు చేసిన నేప థ్యంలో శనివారం మధ్యాహ్నం కేసీఆర్ ఎర్రవల్లి నివాసానికి పార్టీ నేతలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. లండన్ నుంచి తిరిగివచ్చిన హరీశ్‌రావు కూడా వెళ్లారు. ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎంపీ సంతోష్‌కుమార్, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ తదితరులు కేటీఆర్‌తో భేటీ అయ్యారు. వారంతా కేసీఆర్‌ను కూడా కలిసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. కేటీఆర్, హరీశ్‌రావు తదితరులు పార్టీ తదుపరి కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం. కేసీఆర్‌ను హరీశ్‌రావు మర్యాదపూర్వకంగానే కలిశారని, ఈ భేటీలో ఎమ్మెల్సీ కవిత అంశం ప్రస్తావనకు రాలేదని తెలిసింది.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం
08.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## ప్రధాని నరేంద్ర మోడీకి క్షీరాభిషేకం

**చౌటుప్పల్, విశాలభారతి:**
భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మండల శాఖ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి ఘనంగా క్షిరాభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ సవరణ చేసినందున దేశంలోని సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని నిత్యవసర అవసర సరుకులకు భారీగా టాక్సీ తగ్గుతుందని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి,తాటిపాముల శివ కృష్ణ గౌడ్,దూడల బిక్షం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్,బత్తుల జంగయ్య గౌడ్,చింకని మల్లేశం యాదవ్ ఉడుగు వెంకటేశం గౌడ్ ఉబ్బు బుచ్చయ్య కట్ట కృష్ణ నూనె సహదేవ్ పొట్ట బతిని బాలరత్నం పర్నే శ్రీనివాసరెడ్డి పబ్బతి శేఖర్ గౌడ్ లాగ్గొని పాండు గౌడ్ మెలిగే వెంకటేశం,మునగాల ఉపేందర్ రెడ్డి కడవేరు పండు ఎల్లంకీ పండు వెంకట్ రెడ్డి భాస్కర్ రవీందర్ శ్రీనివాస్ మల్లేష్ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు . దేశ ప్రజలకు దీపావళి కానుకగా జి యస్ టీ ట్యాక్స్ తగ్గించారు, ప్రకటన విడుదల చేశారు.



## దళిత బహుజనులు రాజ్యాధికారం సాధించాలి

**బోడుప్పల్, విశాలభారతి:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 342వ ఆదివారం జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించాలి. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ 78 ఏండ్ల స్వతంత్ర భారతంలో కొంతమంది పెట్టుబడిదారుల గుప్పెట్లోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడుస్తున్నాయని,పేదల నిరుపేదలు గానే మిగులుతున్నారు, ధనవంతులు మరింత కుబేరులుగా మారుతున్నారు కానీ బడుగు,బలహీన వర్గాల బతుకులు మాత్రం పెత్తందారుల గుప్పెట్లో నలుగుతూనే ఉన్నాయి. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న భారతదేశం ఏర్పడాలంటే,దళిత బహుజనులు,పెట్టుబడిదారుల కబంధ హస్తాల నుండి విముక్తి పొంది రాజ్యాధికారాన్ని సాధించాలని,అవి పార్టీలకతీతంగా అందరూ ఏకమైతేనే సాధ్యమవుతుందని నత్తి మైసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య,గరుగుల యాకయ్య,సాయి బండారి,సవరపు బయన్న,గడ్డం రాజు,చిన్నంగళ్ళ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గణపతి వద్ద అన్న వితరణ కార్యక్రమం

**చౌటుప్పల్, విశాలభారతి:**
మున్సిపాలిటీ పరిధి గాంధీ పార్క్ ఆవరణలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద ఘనంగా అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. శివాజీ యూత్ ఆధ్వర్యంలో శ్రీ గణేష్ మండపం వద్ద వినాయకునికి చివరి రోజు ఘనంగా పూజలు నిర్వహించి తదనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం చౌటుప్పల్ పురవీధుల గుండా వినాయక ఊరేగింపు చేసి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ కమిటీ అధ్యక్షుడు గుజ్జుల సురేందర్ రెడ్డి,వినాయక ఉత్సా కమిటీ అధ్యక్షులు బత్తుల శ్రీశైలం గౌడ్,సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాసరెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేష్ గౌడ్,మంచికంటే భాస్కర్ గుప్తా,డాకోజీ లక్ష్మీనారాయణ,తాడూరి పరమేష్,రామాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,ఊడుగు వెంకటేష్ గౌడ్,కాసుల వెంకటేశం,రాజాపేట అశోక్ గౌడ్,డాక్టర్ మంచికంటే వెంకటేశ్వర్లు,కాట్రగడ్డ శ్రీనివాస్,పోలోజు భాస్కరాచారి,బొడ్డు రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణేష్ లడ్డూ వేలం

### మూడు సార్లు దక్కించుకున్న నూకం కృష్ణ కుటుంబ సభ్యులు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో ఓంకారేశ్వర కాలనిలోని గణనాథుని లడ్డు వేలాన్ని ఘనంగా నిర్వహించారు. పోటాపోటీగా సాగిన లడ్డు వేలంలో నూకం కృష్ణ కుటుంబ సభ్యులు రూ. 38 వేలకు లడ్డును దక్కించుకున్నారు. లడ్డును దక్కించుకోవడం కోసం భక్తులు పోటీపడ్డారు. గణేష్ కమిటీ సభ్యులు నూకం కృష్ణ కుటుంబ సభ్యులను శాలు వాతో సన్మానించారు. గత మూడు సంవత్స రాలుగా లడ్డును వీరే దక్కించు కోవడం గమనార్హం. అనంతరం గ్రా మంలో గణేష్ నిమజ్జనానికి శోభాయా త్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ కమిటీ సభ్యులు ఎడ్ల శ్రీకాంత్, ధనుష్, ఎడ్ల రజనీకాంత్, సామ శ్రీకాం త్, ముక్తాల రాజు,ఎడ్ల పవన్, సామ శివ, చరణ్, మనీ, భాషమోని పప్పు, సాయి , నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మునుగోడు, విశాలభారతి:**
మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ SSC 2002, 2003 బ్యాచ్ కి చెందిన కొండపురం వాస్తవ్యులు గడ్డం మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న తోటి మిత్రులు గడ్డ మహేష్ కుటుంబానికి 45వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ. కుటుంబానికి అన్ని విధాలుగా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.



# బెల్ట్ షాప్ నడపాలంటే వేలంలో పాల్గోనాల్సిందే

- మూడు లక్షల అరవై వేల రూపాయలకు బెల్ట్ షాప్
- వేలంలో దక్కించుకున్న దేశం అంజయ్య గౌడ్

**కీసర, విశాలభారతి :**
రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాలను ప్రభుత్వం అధికారికంగా లాటరీ ద్వారా వేలం వేయడం జరుగుతుంది. చిన్న చిన్న వార్డు కార్యాలయంలో లేదా కాలనీలో కొందరు బెల్ట్ షాపులు మాత్రం ఏదెచ్చగా నడుపుతున్నారు. కాని నాగారం మున్సిపాలిటీ కరీం గూడలో ఎక్కంగా గౌడా సంఘం అధ్యక్షుడు రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో బెల్ట్ షాప్ నీ వేలం వేయడం జరిగింది. వేలం వేసిన బెల్ట్ షాప్ ను దేశం అంజయ్య గౌడ్ మూడు లక్షల అరవై వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఒక్క చిన్న వార్డు కార్యాలయంలో ఇంత పెద్ద ధర పెట్టీ మరి బెల్ట్ షాప్ నడపాల్సిన అవసరం ఏమి ఉంది అని వార్డు ప్రజలు అనుకుంటున్నారు. అయిన ఓ పక్క బెల్ట్ షాప్స్ పై ఎక్సైజ్ మరియు ఎస్ ఓ టి పోలీసులు ఉక్కు పాదం మోపుతున్న ఇలాంటి కొందరి వలన చిన్న చిన్న వార్డు కార్యాలయంలో బెల్ట్ షాప్స్ పై చర్యలు తీసుకోవాలి అని ప్రజలు కోరుతున్నారు. ఎక్సైజ్ సి







ఐ రవీ నీ వివరణ కోరగా అసలు బెల్ట్ షాప్స్ నడపడమే తప్పు అలాంటిది ఇలా యాక్షన్ పెట్టీ మరి బెల్ట్ షాప్ వేల వేయడం నేరం అని అన్నారు. మా దృష్టికి రాలేదు బెల్ట్ షాప్స్ వేలం ఎవరు వేశారు ? బెల్ట్ షాప్స్ ను ప్రోసాహించే వారిపై సమగ్ర విచారణ చేసి చట్టపరమైన చర్యలు చేపడతాము అని అన్నారు. మీ కాలనిలో బెల్ట్ షాప్స్ నడిపేవారి సమాచారం ఏమైనా ఉంటే మాకు తెలుపండి మీ సమాచారం గోప్యంగా ఉంచబడుతుంది అని తెలిపారు.

## గణపతి లడ్డూ కైవసం చేసుకున్న కంచర్ల సందీప్



**మునుగోడు విశాలభారతి:**
మండల కేంద్రంలోని 2 వ వార్డులో ఐకాన్ స్టోర్స్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన వినాయక మండపంలో స్వామివారి లడ్డు వేలం కార్యక్రమం కమిటీ అధ్యక్షులు నిర్వహించారు. వేలంలో 8,516 రూపాయలు కంచర్ల సందీప్ లడ్డు వేలం పాటలో దక్కించుకున్నారు. అనంతరం ఐకాన్ స్టోర్స్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు లడ్డును అందజేశారు. లడ్డును కైవసం చేసుకున్న కంచర్ల సందీప్ ను గణేష్ ఉత్సవ కమిటీ ఆయనకు శాలువాతో సత్కరించారు. వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహానికి భక్తి శ్రద్ధలతో నిమజ్జనానికి తీసుకెళ్లారు ఈ కార్యక్రమంలో ఐకాన్ స్టోర్స్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సదస్సు జయప్రదం చేయండి

**చౌటుప్పల్, విశాలభారతి:**
మండల కేంద్రంలో కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఎం విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల కార్యదర్శి వర్గ సభ్యులు చిరిక సంజీవరెడ్డి అధ్యక్షతన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జాంగిర్ హాజరై మాట్లాడుతూ.. ఈనెల 9న భువనగిరిలోని దివ్య ఫంక్షన్ హాల్ లో జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ప్రజా సదస్సు ను జయప్రదం చేయాలని కోరుతూ చౌటుప్పల్ మండలంలోని మండల పార్టీ నాయకత్వం మండల ప్రజా సంఘాల నాయకులు శాఖా కార్యదర్శులు గ్రామ కమిటీ సభ్యులు పార్టీ సభ్యులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. అదేవిధంగా జాంగిర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం లో జాకిర్దారులకు భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన గెరిల్లా పోరాటమని బానిసత్వంలో మగ్గుతున్న రైతాంగాన్ని, ప్రజలను ఐక్యం చేసి దాదాపు మూడు వేల గ్రామాలను విముక్తి చేసి 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన మహోన్నత పోరాటమని అన్నారు.

తెలంగాణ సాయుధ పోరాటం జరుగుతున్న కాలంలో భూస్వాములకు జాకీర్దారులకు అనుకూలంగా ఉండి సాయుధ పోరాటానికి





- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగిర్

వ్యతిరేకంగా పనిచేసిన ఆర్ఎస్ఎస్ దాని అనుబంద బిజెపి ఇప్పుడు ఓట్ల కోసం ఈ పోరాటాన్ని మతాల మధ్య ఘర్షణగా చిత్రీకరిస్తున్నారని బిజెపి ప్రభుత్వం తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించే కుట్రలను తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

వాస్తవాలను వక్రీకరిస్తున్న బిజెపి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని ప్రజల మధ్యకు తీసుకు వెళ్లడం కోసమే సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 9న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ప్రజా సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యకమ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి,మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య,మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతల సుదర్శన్,బోయ యాదయ్య,మండల కమిటీ సభ్యులు పొట్ట శీను,బోదాన్ వెంకటేశం,జక్కిడి దేవేందర్ రెడ్డి,మీసాల శీను,ఎలమల సంజీవ,చెరుకు లక్ష్మమ్మ,శాఖ కార్యదర్శులు కొంతం శ్రీనివాస్ రెడ్డి,జక్కిడి రమణారెడ్డి,గుండ్ల మహేష్, రత్నం, శ్రీకాంత్, నేరేడు మహేష్, బాలగోని బాలరాజు, జంగయ్య, పలసం శంకరయ్య, కంచర్ల రాజు డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గణపతి మణి మాల కైవసం చేసుకున్న

## మునుగోటి శివ



**మునుగోడు, విశాలభారతి:**
మండల కేంద్రంలోని దుర్గ భవాని యూత్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించిన గణనాథుడిని మణి మాల దండ వేలం లో రూ.8000 ధర పలికింది మునుగోడు పట్టణ కేంద్రానికి చెందిన ప్రజా సేవకుడు మునుగోటి శివ దక్కించుకున్నాడు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ ఓ రవితేజ పందుల మహేష్ ఎండి నవీద్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సత్కారం

**కూకట్ పల్లి, విశాలభారతి:**
సమాజంలోని ప్రతి వ్యక్తిని తీర్చిదిద్దే వృత్తి ఉపాధ్యా ఓయ వృత్తే నని, అలాంటి ఉపాధ్యా యు ఓలను సత్కరించడం తమకు దక్కిన అపూర్వ గౌరవమని లయన్స్ క్లబ్ 320 బి డిస్టిక్ గవర్నర్ లయన్ సెల్వ సాయిరాం రాజు అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యా య దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ సభ్యులుగా ఉన్న 25 మంది ఉపాధ్యాయు లను లయన్స్ భవన్ లో జరిగిన కార్యక్రమం లో సత్కరించారు. ఈ సందర్భంగా వారికి మెమెంటోలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మా రుతున్న తల్లిదండ్రుల ధోరణిలు ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. గతంలో విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైతే దండించేవారని తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కానీ నేడు పిల్లలను ఏమా



త్రం దండించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయు లపై ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం ఆందోళన కలిగించే విషయం అన్నారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యా యులపై ఉందన్న విషయాన్ని అందరూ గుర్తిస్తే మంచిదని హితవు పలికారు. లయన్ దీపక్ బట్టాచార్య మాట్లాడుతూ గురువుల స్థానం ఎప్పుడు దేవుడి కంటే మొదటి స్థానం ఉంటుందని అభిప్రాయపడ్డారు. డిస్టిక్ కౌన్సిల్ లయన్ వినోద్ జాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ లయన్స్ క్లబ్ ల ప్రతినిధులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం
08.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




# తొండిపల్లిలో వినాయకుడి పూజలు



**రాజేంద్రనగర్, విశాలభారతి:** శంషాబాద్ మున్సిపాలిటీ తొండపల్లిలో నవరాత్రి పూజలు అందుకున్న వినాయకుడికి తుది పూజలు చేసిన స్థానిక నాయకులు అమరేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ ఇలా బృందం శంషాబాద్ మున్సిపాలిటీలోని రెండుపల్లి గ్రామంలో ప్రతిష్టించిన మహా వినాయకుడి వద్ద వీరి బృందం ప్రత్యేక పూజలు నిర్వహించింది అనంతరం ఈ విగ్రహాన్ని నిమజ్జనం చేయడానికి బ్యాండ్ మేళాలతో టపాసులు పేలుస్తూ ఆనందంగా భజన గీతాలు ఆలపిస్తూ హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై ఊరేగింపుగా తీసుకువెళ్లి తొండిపల్లి చెరువులో ఆనందోత్సవంగా నిమజ్జనం చేశారు.



# గణేష్ లడ్డును దక్కించుకున్న దంపతులు

**మునుగోడు, విశాలభారతి:** మండలంలోని లక్ష్మిదేవిగూడెం గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించిన గణేష్ నిమజ్జన శోభాయాత్రలో లడ్డును వేలం పాటలో నకరికంటి వెంకన్న అలేఖ్య దంపతులు వేలంలో రూ.40,116/విరూపాయలకు దక్కించుకున్నారు ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ శివాజీ యూత్ వినాయకుని ఆశీస్సులతో గ్రామ ప్రజలు చల్లగా ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు సీఎం రేవంత్ రెడ్డి రాక

- ఔటర్ ట్రంపెట్ ప్రారంభం
- గోదావరి జలాల తరలింపునకు శంకుస్థాపన
- పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్

**రాజేంద్రనగర్, విశాలభారతి:** సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోకపేటలో పర్యటించనున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ట్రంపెట్ ప్రారంభిస్తారు. ఏర్పట్లను ఆదివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జలమండలి ఎండి అశోక్ రెడ్డి, డిసిపి శ్రీనివాస్, ఏసీపీ రమణ గౌడ్ ఏర్పాట్లను పరిశీలించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు కోకాపేట ఔటర్ రింగ్ రోడ్ ట్రంపెట్ ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. తరువాత గండిపేటలో జలమండలి గోదావరి జలాల తరలింపు పనులకి శంకుస్థాపన చేయనున్నారు. బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం చేయనున్నారు. ముఖ్యమంత్రి కార్యక్రమ ఏర్పాట్లను కలెక్టర్ నారాయణరెడ్డి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జల మండలి ఎండి అశోక్ రెడ్డి, రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ పరిశీలించారు.



# త్వరలో బీఆర్ఎస్ లోకి భారీగా చేరికలు

- ఫలిస్తున్న మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కృషి

**ఆర్మూర్, విశాలభారతి:** ఆర్మూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీ లతో పాటు వివిధ సామాజిక వర్గాలకు చెందిన పలువురు త్వరలో బీఆర్ఎస్ లో చేరనున్నారు. బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి చేరికలపై ఫోకస్ పెట్టిన విషయం విదితమే. ఇందులో భాగంగా ఇటీవల ఆలూరు మండలానికి చెందిన బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు విజయభారతి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. కాగా త్వరలో బీసీ వర్గానికి చెందిన రాజశేఖర్ కూడా తన అనుచరులతో మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరనున్నారు. బీఆర్ఎస్ లోకి చేరికల పరంపర పెరగడంతో ఆర్మూర్ గులాబీ శ్రేణుల్లో నయా జోష్ నెలకొంది.



# ఆరో రోజు సీలింగ్ రైతుల రిలే నిరాహార దీక్షలు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామంలో సీలింగ్ రైతులు గత 6 రోజులుగా గ్రామపంచాయతీ వద్ద రిలే నిరాహార దీక్ష చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏర్పుల నరసింహ సందర్శించి, దీక్షలను ముగింప చేశారు, పట్టా పాస్బుక్కులు వచ్చేంతవరకు కార్యక్రమం దప దపాలుగా కొనసాగుతుందని, రాబోయే ఎన్నికల్లో అనాజ్ పూర్ గ్రామంలో రైతుల సత్తా ఏంటో చూపించాలని, గత ఆరు నెలలుగా వివిధ రూపాలలో ఆందోళన పోరాటాలు జరుగుతున్న గ్రామంలో ఉన్న ఏ ఒక్క లీడర్ మద్దతు తెలియజేయలేకపోయారని అందువలన, సీలింగ్ రైతులందరూ స్వతంత్రంగానే పోటీలో ఉండాలని, లేదా ఎన్నికలను బహిష్కరించే విధంగా పోరాటం ఉండాలని అన్నారు. స్థానిక ఎన్నికలోపు రైతుల సమస్య పరిష్కరించకపోతే ఎన్నికల్లో అధికార పార్టీ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు అనుకూలంగా కట్ట పాసుబుక్కులు ఇవ్వాలని ఆన్లైన్ చేసి రైతులకు, రైతు భరోసా ,రైతు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు బిక్షపతి, కావాలి రాములు, అరకలి మహేష్, ఇంజమూర్ రవి, అనకాపల్లి మహేష్, శ్రీను, కావలి మల్లేష్, బాటని బాలరాజ్ సిపిఎం పార్టీ మండల నాయకులు, వర్కల ముత్యాలు, కావలీ జంగయ్య, పరకాల ముత్యాలు, గురుజని యాదయ్య, బాటని జంగయ్య, ఉప్పుల వెంకటేష్, ఎస్ లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు వాటర్ సప్లై చేస్తున్న ముస్లిం మైనారిటీ సోదరులు

**జనగామ, విశాలభారతి:** జనగామ జిల్లా కేంద్రంలో ఈరోజు గణేష్ నిమజ్జనం సందర్భంగా వచ్చే భక్తులకు జనగామ ముస్లిం మైనారిటీ సోదరులు హంసాత్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వాటర్ బాటిల్ పంపినీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మేము మా సంస్థ ద్వారా గత నాలుగు సంవత్సరాల నుండి గణేష్ నిమజ్జనంలో భక్తులకు ముస్లిం మైనారిటీ అందరం కలిసి వాటర్ బాటిల్ అందించడం జరుగుతుంది. ఇదే కాకుండా ఇంకా ముందు ముందు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అందరం కలిసి మెలిసి ఉంటామని, ఈ సందర్భంగా తెలియజేయుచున్నాము అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి సీఐ, ఎస్ఐ, పోలీస్ వారు సహకరించి, మాకు సహకరించినందుకు వారందరికి మా సంస్థ తరపున ధన్యవాదాలు తెలియ జేస్తున్నామన్నారు.



# సీఎం సభను విజయవంతం చేయండి



**రాజేంద్రనగర్, విశాలభారతి:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మెన్లకు వైస్ ఛైర్మన్ లకు మాజీ కార్పొరేటర్లకు మాజీ మేయర్ల లకు మాజీ డిప్యూటీ మేయర్లకు మున్సిపల్ మాజీ ఛైర్మన్ లకు వైస్ ఛైర్మన్లకు మాజీ కౌన్సిలర్లకు మాజీ జెడ్పిటిసి లకు, మాజీ వైస్ ఎంపీపీ లకు ఫాక్స్ ఛైర్మన్ లకు, డైరెక్టర్లకు, మాజీ సర్పంచ్లకు, మాజీ ఎంపీటీసీలకు, మాజీ వార్డు సభ్యులకి,పార్టీ సీనియర్ నాయకులకు తెలియజేయునది ఏమనగ

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపు**

రేపు అనగా తేదీ 08 సోమవారం మధ్యాహ్నం గం.3.00 లకు రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ లో నియో పోలీస్ %బా== 1బా% ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం మరియు గోదావరి తాగునీటి సరఫరా పథకం

(ఫేజ్ 1%ు%2) ప్రారంభోత్సవ కార్యక్రమాలకు రాష్ట్రముఖ్య మంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి పర్యాటన సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ప్రజల క్షేమమే ధ్యేయంగా శ్రమించే నిరంతర శ్రామికులు శాసనసభ్యులు టీ ప్రకాష్ గౌడ్ అధ్యక్షతన సభను ఏర్పాటు చేయడమైనది. కావున ఎమ్మెల్యే పిలుపు మేరకు పైన తెలిపిన పదాధికారులు నాయకులు పార్టీ కార్యకర్తలు తమ భోజన కార్యక్రమాలు ముగించుకొని మధ్యాహ్నం గం.3.00 లకు సమయపాలన పాటిస్తూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిదిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.

# దుప్పల్లి కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బొమ్మగాని మంగమ్మ



**వలిగొండ, విశాలభారతి:** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ రోజు ఘనంగా జరిగిన కార్యక్రమంలో దుప్పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బొమ్మగాని మంగమ్మ గారికి నియామక పత్రాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నీలం పద్మ అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షురాలిగా ఎర్ర లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా పలసం లావణ్య, సహాయ కార్యదర్శిగా ఎర్ర నరసమ్మ నియమితులయ్యారు. అలాగే గ్రామ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేసి తమ కృతనిశ్చయాన్ని వ్యక్తం చేశారు. నియామక పత్రం అందుకున్న బొమ్మగాని మంగమ్మ మాట్లాడుతూ.."నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాను. పార్టీ పథకాలు, సంకల్పాలను ఇంటింటికీ తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళా నాయకులు, యువత విస్తృతంగా పాల్గొని మంగమ్మకు అభినందనలు తెలిపారు.

# ఇక సెలవు వినాయక



**దేవరుప్పుల విశాలభారతి:** ఉల్లాసంగా ఉత్సాహంగా గణేష్ నిమజ్జనం గణపతి పప్పామోరియా నామస్మరణతో ఊరంతా ఊరేగింపు, భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాల లో భాగంగా శనివారం అల్లూరి సీతారామరాజు యూత్ ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జనం అట్టహాసంగా జరిగింది. గత పది సంవత్సరాలు నుండి కాలనీలో గల అన్ని కులాల వారు కులమత బేధం లేకుండా అందరూ, భక్తిశ్రద్ధలతో జరుపుకుంటామని, యూత్ సభ్యులందరూ తెలిపారు. వినాయక విగ్రహ దాతగా నిలిచిన నర్సిరెడ్డి ఈరోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పది రోజుల పా ఓటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుని లడ్డు ప్రసాదం వేలంపాట నిర్వహించారు. తదనంతరం వినాయకుడి వద్ద ఉన్న పవిత్రమైన వస్తువులు అన్ని వేలంలో భక్తులందరూ, స్వీకరించడం జరిగింది. తదనంతరం వాహనంపై ఊరేగింపులో స్వామివారి నిమజ్జనం నిర్వహించారు. చిన్నారులు మహిళలు భక్తులంత కోలాటాలతో డీజే డ్యాన్స్ లతో భక్తి పాటలతో గ్రామంలోని వాతావరణాన్ని ఉత్సాహపరితంగా మార్చాయి మనుషులంతా గణపతి పప్పా మోరియా అంటే నిమజ్జనం ముగించారు. ఈ కార్యక్రమంలో సతీష్ సతీష్, రాగుల కృష్ణ, జోగు మహేందర్, కొమ్ము నవీన్, మేకపోతుల పవన్, దీకొండ విగ్నేష్, వడ్లకొండ రాజు, కొండ రాకేష్, మేకపోతుల ఉదయ్ కుమార్, మరియు కాలనీ భక్తులు అందరు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం

**ఆర్మూర్, విశాలభారతి:** గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుగుతుంది. గణేష్ నిమజ్జనం చేసేందుకు ఉమ్మెడ బ్రిడ్జి వద్దకు విగ్రహాలు భారీగా చేరుకున్నాయి. శనివారం నుండి ఆదివారం రాత్రి వరకు నిమజ్జన కార్యక్రమం జరిగింది. జిల్లా నలుమూలల నుండి వందల సంఖ్యలో వినాయక విగ్రహాలు నిమజ్జనానికి వచ్చాయని అధికారులు తెలిపారు. అధికారులు నిమజ్జనానికి అన్ని వసతులను కల్పించారు. పలు శాఖల సిబ్బంది గణేష్ నిమజ్జనాన్ని పర్యవేక్షించారు. పెద్ద పెద్ద



విగ్రహాలను క్రేన్ సాయంతో నిమజ్జనం చేశారు. ఉమ్మెడ బ్రిడ్జి ప్రాంగణమంతా సందడిగా మారింది బాయ్ బాయ్ గణేష్ అంటూ యువకులు నినాదాలు చేశారు . గణేష్ నిమజ్జనాలను నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో డీజే చప్పులతో నృత్యాలు చేస్తూ నిమజ్జనానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో శ్రీనివాసరావు, తాసిల్దార్ సంతోష్ కుమార్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్సై శ్యామ్ రాజ్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించారు.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉంది

**టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్**



**ఎల్బీనగర్ విశాలభారతి:** 15న కామారెడ్డిలో నిర్వహించనున్న బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభకు సంబంధించి కామారెడ్డిలోని శుభం కన్వెన్షన్ లో నిర్వహించిన ఏర్పాటు చేసిన సమావేశానికి టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. సందర్భంగా మధుయాష్కి గౌడ్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన మేరకు బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. రిజర్వేషన్ల అమలుపై అసెంబ్లీలో బిల్లు రూపొందించి పంపించినప్పటికీ.. ఆ బిల్లును ఆమోదించకుండా బిజెపి అడ్డుకోవాలని చూస్తుందన్నారు. వారి కపట నీతిని ప్రజల ముందు ఎండగడుతామన్నారు. రిజర్వేషన్ల అమలు కోసం బీసీలంతా ఒక్కతాటిపై వచ్చి 42 శాతం రిజర్వేషన్ల సాధించుకునే తరుణం ఆసన్నమైందని పేర్కొన్నారు. రిజర్వేషన్లు అడ్డుకుంటున్న వారిని అడుగడుగున ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి నియోజకవర్గంలో వరదలు వచ్చి ప్రజాజీవనం అల్లకల్లోలం అయినప్పటికీ.. పదేళ్ల ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్, కామారెడ్డిలో ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పటికీ కనీసం ప్రజలను పరామర్శించకపోవడం సిగ్గుచేటు అన్నారు.

# చక్రిభజన అవార్డు అందజేత

**ఆర్మూర్, విశాలభారతి:** శ్రీ దత్తాత్రేయ లక్ష్మీనారాయణ మందిరంలో క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గత 11 రోజుల నుండి చక్రిభజన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిమజ్జనోత్సవం సందర్భంగా గోల్ బంగ్లా దగ్గర ఆదివారం హిందూ వాహిని కమిటీ ఉత్తమ చక్రిభజన అవార్డును ఆర్మూర్ క్షత్రియ సమాజ్ అధ్యక్షులు రెడ్డి ప్రకాష్, బరాడు గంగ మోహన్ తెలంగాణ ప్రాంతీయ సమాజ్ సభ్యులు పడాల్ గణేష్ లయన్ నివేది గుజరాతి సంయుక్త కార్యదర్శి సంతాని విజయ్ లకు అందజేశారు. క్షత్రియ సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.




Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.